# విప్లవమూర్తి ఐలమ్మ

మామిండ్ల రమేష్‌రాజా



ప్రజాశక్తి బుక్‌హౌస్

# విప్లవమూర్తి ఐలమ్మ

మామిండ్ల రమేష్‌రాజా

ప్రజాశక్తి బుక్‌హౌస్ - తెలంగాణ

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*

*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

ప్రచురణ సంఖ్య : 1349

ప్రథమ ముద్రణ : మార్చి, 2015

వెల : ₹ 25/-

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్ - తెలంగాణ**

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*

*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

బ్రాంచీలు

హైదరాబాద్ - చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి (ఎస్.వి.కె.), ఇ.సి.ఐ.ఎల్.

నల్గొండ, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం

విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

website : www.psbh.in

# విషయసూచిక


పోరుతల్లి ఐలవ్వకు అరుణాంజలి .................................... 4

విప్లవమూర్తి ఐలమ్మ .................................... 7

సంఘ స్థాపన .................................... 10

పోలీసు పటేల్‌తో విరోధం .................................... 11

బహిరంగ సభ, కుట్ర కేసు ఉదంతం .................................... 12

ఐలమ్మ భూ పోరాటం .................................... 15

ఉద్యమ విస్తరణ... .................................... 19

సోమనర్సమ్మపై అత్యాచారం .................................... 22

పోలీసు పటేల్ ఇల్లు కూల్చివేత .................................... 24

సుందరయ్య పర్యటన .................................... 25

ఐలమ్మ మరణం .................................... 27

స్మృతి చిహ్నాల ఏర్పాటు .................................... 28

కౌలుభూమిపై హక్కుపత్రాలు .................................... 29

ఐలమ్మతో... .................................... 30

ఐలమ్మపై ఈర్ష్య పడ్డాం .................................... 39

చరిత్ర చెరిపితే చెరగదు .................................... 41

ఉద్యమ కేంద్రం పాలకుర్తి .................................... 44

పోరాట వీరుల చిత్రాలు .................................... 48

# విప్లవమూర్తి ఐలమ్మ



ఐలమ్మ ఆదర్శ వనిత

పోరాటానికి మరోపేరు

అగ్నికణం ఐలమ్మ...ఐలమ్మ ఒక ఉద్యమం

ఒక పోరాట చరిత్ర...స్ఫూర్తిదాయకమైన విప్లవ పాఠ్యాంశం

ఐలమ్మ కడు బీద కుటుంబంలో జన్మించింది. ఐలమ్మ తల్లిదండ్రులు ఓరుగంటి మల్లమ్మ, సాయులు. ఐలమ్మ వీరికి నాల్గవ సంతానం. వృత్తి రజక, వ్యవసాయ కూలీ. పోతిరెడ్డిపల్లి శివారు కిష్టాపురం, వరంగల్ జిల్లా,రాయపర్తి మండలం.

ఐలమ్మ అమ్మమ్మ ఊరు పెద్దవంగర, నలుగురు పెద్దమ్మలు, ముగ్గురు మేనమామలు, శివ్వయ్య, రామయ్య, సోమయ్య. ఐలమ్మ తండ్రికి ముగ్గురు అక్కాచెల్లెలు ముగ్గురు అన్నదమ్ములు.

**అన్నా వదినలు** : ఓరుగంటి వెంకయ్య – ఎల్లమ్మ ; ఎల్లయ్య – లక్ష్మీనరసమ్మ; సోమయ్య – ఎల్లమ్మ ; కొమురయ్య – లచ్చుమ్మ.

**అక్కా చెల్లెళ్ళు :** మడిపెద్ది ఎల్లమ్మ (గొట్టిపర్తి), గుమ్మడిరాజు నరసమ్మ (దర్దేపెల్లి), సాయమ్మ (చింతలపల్లి), కనకమ్మ (పింగళిగూడెం), రత్తపురం లచ్చుమ్మ (బురహాన్ పల్లి).

## ఐలమ్మ జన్మదినం... సద్దుల బతుకమ్మ



ఐలమ్మ జన్మించిన ఇల్లు (కిష్టపురం)

ఐలమ్మ 90 సంవత్సరాలు జీవించింది. పాలకుర్తిలో ఆమె పేరిట ఉన్న స్మృతి చిహ్నంపై 1895 లో జన్మించినట్లు పేర్కొనబడింది. బతుకమ్మలా ఐలమ్మ కష్టాలు పడింది. సద్దుల బతుకమ్మ పండుగ రోజే ఐలమ్మ పుట్టింది అని ఐలమ్మ ఉద్యమ సహచరుడు కామ్రేడ్ సోమనర్సయ్య చెప్పిన మాట. దీనిని ఒక ప్రాతిపదికగ తీసుకున్నప్పుడు ఐలమ్మ జన్మదినం సద్దుల బతుకమ్మ పండుగ పర్వదినం అని నిర్ధారణకు రావచ్చు.

## ఐలమ్మ వివాహం

ఐలమ్మ తల్లిదండ్రులు మల్లమ్మ – సాయులు కుల వృత్తి చేసుకొని కుటుంబాన్ని పోషించుకున్నారు. కుటుంబం పెద్దది కావడంతో వ్యవసాయ కూలీలుగా వెళ్ళదీసేవారు. ఇదే క్రమంలో ఆడ పిల్లల పెళ్ళిళ్ళు చేయటం భారమైంది. బంధువుల సహకారంతో పెళ్ళిళ్ళు చేశారు. నాల్గవసంతానమైన ఐలమ్మను 14 ఏళ్ల వయస్సులో బాల్య వివాహం 1909–10 మధ్యకాలంలో చేసారు. పెళ్ళంటే తెలియని వయసులో పాలకుర్తికి కోడలుగా వచ్చింది. భర్త చిట్యాల నర్సింహ, (నర్సయ్య అని కూడ పిలుస్తారు).

అత్త మామ చిట్యాల లచ్చయ్య – నర్సమ్మ (రెండో భార్య) మొదటి భార్య సాయమ్మ మృతి చెందడంతో ముగ్గురు పిల్లల ఆలనా పాలనా చూసేందుకు నర్సమ్మను లచ్చయ్య వివాహమాడాడు.

**బావ, మరుదులు, తోడికోడళ్ళు (యారాళ్ళు)** : చిట్యాల సోమల్లయ్య–సోమక్క, లక్ష్మినర్సయ్య–నరసమ్మ, రామయ్య–చంద్రమ్మ, అబ్బయ్య–బాలమ్మ.

**ఐలమ్మ కొడుకులు – కోడల్లు** : చిట్యాల సోమయ్య – మల్లమ్మ
లచ్చయ్య – కొమురమ్మ, ముత్తిలింగయ్య – యాకమ్మ, లక్ష్మినర్సయ్య – బతుకమ్మ , ఉప్పలయ్య – బాలమ్మ
**కుమార్తె – అల్లుడు** : సోమనర్సమ్మ – లచ్చయ్య (దమ్మన్నపేట)

ఐలమ్మకు పుట్టింట్లో ఉన్న సమస్యలే మెట్టినింట్లోనూ ఎదురయ్యాయి. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావటంతో వ్యవసాయ పనులు చేయటం, కులవృత్తిని చేయటం ద్వారా ఉపాధి పొందారు. పాలకుర్తిలో సంప్రదాయకంగా కుల కట్టుబాట్ల ప్రకారం ఇండ్లలో బట్టలుతకటం పాచి పనులు చేయటం చేసారు. దొరల ఇళ్లలోనూ వెట్టిచేసారు. ఐలమ్మ తాటికల్లు అమ్మింది. కోలుకొండ నుంచి పాలకుర్తికి నెత్తిపై కల్లుకుండ మోసింది, కావడి మోసింది. నర్సయ్య, సోమయ్యలు ఎడ్ల బండి పై తోలుతిత్తితో కల్లు సరఫరా చేసారు. ప్రారంభంలో ఐలమ్మ 10 కిలోమీటర్ల దూరం నుంచి కల్లు తెచ్చిఅమ్మటం ద్వారా ఆర్థిక ఇబ్బందులు తొలిగిపోయాయి. 200 జీవాలు (గొర్రెలు, మేకలు) నాల్గు నాగండ్ల ఎడ్లు, బర్రెలు కొనుగోలు చేసారు. బొమ్మిశెట్టి వెంకటయ్య జీవాల కాపలాదారుగా ఉన్నాడు. కల్లు వ్యాపారం వృద్ధి చెందటంతో, భూస్వాములు ఆటంకాలు సృష్టించారు. ఐదేళ్ళపాటు ఈ వృత్తి చేసారు. ఐలమ్మ దృష్టి వ్యవసాయం వైపు మళ్ళింది. పెద్దకొడుకు సోమయ్య, నడిపికొడుకు లచ్చయ్య ఎదగటంతో మల్లంపెల్లికి చెందిన ఉత్తంరాజు జయప్రదాదేవి వద్ద పొలం 4 ఎకరాలు, కుష్కి 35 ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. మల్లంపెల్లి దొర భూములు 64 ఎకరాలు పాలకుర్తిలో ఉన్నాయి. భర్త నర్శింహ్మా, ఇద్దరు కొడుకుల సహకారంతో వ్యవసాయం కొనసాగించారు. కొంతకాలం పోతిరెడ్డిపెల్లి కిష్టపురంలో ఐలమ్మ తల్లిదండ్రుల సహాయంతో పంటలు వేసారు.

ఐలమ్మ మూడోకొడుకు ముత్తిలింగయ్య కిష్టపురంలో వ్యవసాయపనులు చేసారు. మరో ఇద్దరు కుమారులు లక్ష్మినర్సయ్య, ఉప్పలయ్య, కుమార్తె సోమనర్సమ్మలు కుటుంబ పనుల్లో వ్యవహారాల్లో తోడ్పాటునందించారు. కుటుంబంలో అందరు పనిచేయటం ద్వారా ఐలమ్మ కుటుంబం వెట్టి పనులు మానేశారు. కుల వృత్తి మానేసి వ్యవసాయాన్ని ప్రధానంగా తీసుకోవటంతో ఆర్థికంగా నిలదొక్కుకోవటం జరిగింది. మరో ఇద్దరిని దూదేకుల అబ్బసలీ, బోడిగే కొమురయ్యలను జీతం పెట్టుకున్నారు. మరి కొద్దికాలం ఎడవెల్లి సోమనర్సయ్య, దూదేకుల యాకుబోలు వ్యవసాయ పనులు చేశారు.

ఐలమ్మ కుటుంబం ప్రజలతో మమేకం కావటం, వృత్తిదారులకు చేదోడు వాదోడుగా ఉంటుండటం భూస్వాములకు పెత్తందార్లకు రుచించలేదు. ఐలమ్మ శ్రమనే పెట్టుబడిగా పెట్టింది. కుటుంబ వ్యవహారాల్లో అన్నీతానై ఇంటిని చక్కదిద్దుకుంది. దీంతో కొత్త జీవితం ప్రారంభమైంది.

> "అడిగిన జీతంబు ఇవ్వక
> మిడిమేలపు దొరను కొలిచి మిడుకుటకంటెన్
> వడిగెల రెండెద్దుల గట్టుక
> మడిదున్నుకు బతుకవచ్చునని..." నిరూపించింది ఐలమ్మ.

(ఐలమ్మ గూర్చి అడిగినపుడు కామ్రేడ్ మామిండ్ల దేవుని మల్లయ్య పై పద్యాన్ని వినిపించాడు.)

# సంఘ స్థాపన

1944 సంవత్సరం దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి , నల్లా నర్సింహులు , దొడ్డి మల్లయ్య, మచ్చరామయ్య, మాచెర్ల కొమురయ్యలు కా॥ రావి నారాయణ రెడ్డి ప్రోత్సాహంతో ఆంధ్ర మహాసభను స్థాపించారు. ఇదే స్పూర్తితో పాలకుర్తి పోలీసు పటేల్ వీరమనేని శేషగిరిరావును విభేదించి దొరలచే పీడించబడిన కా॥ జీడి సోమనర్సయ్య, జీడి బాలయ్య, వీరమనేని రాంచంద్రయ్య మామిండ్ల కొండయ్య, శేరు సొమనర్సయ్యల నాయకత్వంలో ఆంధ్ర మహాసభ పాలకుర్తిలో ఏర్పాటైంది. ఆరుట్ల రాంచంద్రరెడ్డి సమక్షంలో కమిటి ఎన్నిక జరిగింది. అందులో ఐలమ్మ సభ్యురాలుగా చేరింది. భువనగిరిలో జరిగిన 11 వ, ఆంధ్ర మహాసభకు పాలకుర్తి నుండి 15 మంది వెళ్లారు. ఆ మహాసభ స్పూర్తి పొందిన ఐలమ్మ దంపతులు "సంఘంలో" చురుకుగా వ్యవహరించి సంఘాన్ని పటిష్ట పర్చారు. 15 మందితో ప్రారంభమైన గుత్పల సంఘం తక్కువ వ్యవధి లోనే 180 మంది సభ్యులతో బలపడింది.

పాలకుర్తిలో ఆంధ్ర మహాసభ స్థాపనతో భూస్వాముల్లో, పెత్తందారులకు భయం పట్టుకుంది. వారిలో అభద్రతభావం ఏర్పడింది. ఇంతకాలం తమ ఆధిపత్యానికీ ఎదురులేదని విర్రవీగిన దోపిడీ శక్తులకు "సంఘం" రూపంలో సంఘటితంగా పీడితులు ఎదురు తిరగటంలాంటి పరిణామాలు కలవరం రేపాయి. సంఘంను విచ్చిన్నం చేయాలని కుట్రలు విసునూరు గడి కేంద్రంగా జరిగాయి. గ్రామ గ్రామాన దొర మనుషులే రాజ్యమేలారు. పాలకుర్తిలో వీరమనేని శేషగిరి రావు, వల్మిడిలో జాన్మియా, విస్నూరులో మస్కిన్అలీ, ఓనమాల వెంకయ్య, ముత్తారంలో రాంరెడ్డి లాంటి వారు దొర తొత్తులుగా, పటేల్, పట్వారీలు, ఏజెంట్లుగా పనిచేసారు. వంద మందికి పైగా ప్రైవేటు సైన్యాన్ని (గుండాలు) ఏర్పాటు చేసుకున్నాడు. అంతులేని వీరి ఆగడాలకు వ్యతిరేకంగా గ్రామాల్లో ఆంధ్ర మహాసభ కమిటీలు ఏర్పడ్డాయి.

# పోలీసు పటేల్ తో విరోధం

పాలకుర్తి పోలీసుపటేల్ వీరమనేని శేషగిరిరావు విస్నూర్ దేశ్ ముఖ్ ప్రధాన అనుచరుల్లో ఒకరు. శేషగిరిరావు పాలకుర్తిని శాశిస్తూ తన ఆధిపత్యాన్ని దేశ్ముఖ్ అండతో నిలబెట్టుకున్నారు. మంచి – చెడు వ్యవహారాలు అన్ని తానై చూడటంలో ఘనాపాటి. పాలకుర్తిలో సంఘం ఏర్పాటు, వారి కార్యకలాపాలు ఎప్పటికప్పుడు దేశ్ముఖ్ కు చేరవేస్తూ సంఘం బలపడకుండా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే చాకలి ఐలమ్మ కుటుంబాన్ని లొంగ దీసుకోవాలని ప్రయత్నించారు.

ఐలమ్మ కుటుంబ మంతా వచ్చి తన పొలంలో పని చేయాలని అజ్ఞాపించాడు. అందుకామె నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన శేషగిరిరావు విస్నూర్ దేశ్ముఖ్ను కల్సి పరిస్థితిని, తనగోడును వివరించారు. కమ్యూనిస్టులకు ఐలమ్మ ఆశ్రయం ఇస్తుందని, సంఘం బలోపేతమైతే ఎవ్వరు ఖాతరు చెయ్యరనీ అందుకు సంఘాన్ని నామరూపాలు లేకుండా చేయటమే లక్ష్యంగా భావించారు. లక్ష్యానికీ అనుగుణంగా దేశ్ముఖ్ తన కుటిల నీతిని ప్రదర్శించారు. సంఘాన్ని రూపు మాపాలనే దురుద్దేశంతో ఐలమ్మ ఇంటికి తన అనుచరుల్ని, గుండాలను పంపించాడు. ఇంటిని దోపిడి చేయాలని వారిని ఆదేశించాడు రామచంద్రారెడ్డి, ఐలమ్మ ఇంటికి చేరిన గుండాలు బీభత్సం సృష్టించారు . ఇంట్లో నిల్వ ఉన్న సజ్జలు, జొన్నలు, ధాన్యాన్ని, ఇతర సామాగ్రిని దోపిడీ చేసారు. అయినా ఆ కుటుంబం కలత చెందలేదు.



– వీరమనేని శేషగిరిరావు

# బహిరంగ సభ, కుట్ర కేసు ఉదంతం

**దే**శ్‌ముఖ్ ఆగడాలను అంతం చేయాలనే లక్ష్యంతో పాలకుర్తి లో ఏర్పడిన గుత్పల సంఘం (ఆంధ్ర మహాసభ) కార్యక్రమాలు ప్రజలను చైతన్యవంతం చేస్తుండడంతో దీనిని చూసి తట్టు కోలేక పోయిన దేశ్ ముఖ్ వాటిని అణిచివేయాలని ఎత్తుగడలు వేసాడు. దీనిని సవాలుగా తీసుకొని సంఘం ఆధ్వర్యంలో 1945 శివరాత్రి బ్రహ్మోత్సవాల్ని ప్రజా చైతన్య వేదికగా మార్చాలని స్థానిక నాయకులు నిర్ణయించారు. బ్రహ్మోత్సవాలకు వేలాది మంది ప్రజలు తరలి వస్తారని ఈ సందర్భంగా బహిరంగసభ ఏర్పాటు చేస్తే ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు సరైన సమయంగా భావించారు. ఇది సంఘం అభివృద్ధికి దోహదపడుతుందనే లక్ష్యంతో అప్పటి నల్లగొండ జిల్లా నాయకత్వంతో జీడి సోమనర్సయ్య, చిట్యాల నర్సయ్య, ఐలమ్మలు చర్చించారు. సభ ఏర్పాటుకు ప్రయత్నాలు చేశారు. అదేరోజు గ్రంథాలయం (రాజకీయ పాఠశాల) ప్రారంభోత్సవ కార్యక్రమం తలపెట్టారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ అను మతిని తీసుకొని అందుకు సన్నద్ధం అయ్యారు. దేశ్ ముఖ్ గుండాలు 60 మంది పైగా పాలకుర్తి వీధుల గుండా మారణా యుధాలు చేత పట్టుకొని ఊరేగింపు చేశారు. సంఘం అగ్రనాయకులు ఆరుట్ల రామచంద్రారెడ్డిని హత్య చేస్తామని బహిరంగ ప్రచారం నిర్వహిస్తూ



**దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డి ;**

**కుమారుడు బాబుదొర (జగన్మోహనరెడ్డి)**

హెచ్చరించారు. దేశ్‌ముఖ్ అండతో ప్రచారం నిర్వహించడంతో విస్నూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఫక్రుద్దీన్‌ను  సంఘం నాయకులు తమకు రక్షణ కల్పించాలని కోరారు. తన దగ్గర తగిన బందోబస్తు లేదని చెప్పి దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డికి తొత్తుగా వ్యవహరించారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు వేలమంది వచ్చారు. ఎడ్లబండ్లు (ప్రభలు) గుట్టచుట్టూ తిరిగే సాంప్రదాయం ఉంది. ముందుగా దొర ప్రభబండి తిరిగాకే వేరే బండ్లు తిరగాలి. ఆ రోజు అందుకు భిన్నంగా జరిగింది. స్థానిక కామ్రేడ్స్ ఎడ్ల బండ్లు దొరలవి ముందు తిరగొద్దని, కామ్రేడ్స్ కుటుంబాలకు చెందిన ప్రభ బండ్లు తిప్పించారు. వేలాది జనంలో జరిగిన ఈ చిన్న సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీన్ని విస్నూరులో దొర అవమానంగా, తలవంపు ఘటనగా చూసారు.

జీడి సోమనర్సయ్య ఆ రోజు ఏం జరిగింది అనే విషయాన్ని ఇలా వివరించారు.... ఊళ్ళో సభ ప్రారంభమైంది. బ్రహ్మయ్య తబలా వాయిస్తువున్నాడు... కళాకారులు పాటలు పాడుతున్నారు... నాయకుడు ఆరుట్ల రాంచంద్రారెడ్డిని వావిలాల గ్రామం నుంచి ఎడ్లబండ్లో తీసుకొచ్చారు... నాలుగు బజార్లకు వాలంటీర్లు కాపలా నిలిచారు. వడిసెలు, రాళ్ళు, గుతుపలు సిద్దంగా ఉంచుకున్నారు..అంతకు ముందురోజే సభ జరగనియ్యమంటూ  దొర మనుషులు ఊళ్ళో ప్రచారం చేసారు.... సభలో అంకిరెడ్డి సోమయ్య, మామిండ్ల కొమురయ్య, చిట్యాల లచ్చయ్య, కొత్త సోమయ్య, మామిండ్ల అయిలయ్య, వీరమనేని  కాంతయ్య, గోపాలకృష్ణయ్య వాలంటీర్లుగా నాయకులకు రక్షణగా నిలిచారు. దొర విస్నూర్ దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డి అనుచరులు ఓనమాల వెంకయ్య, మిట్టపల్లి వెంకన్న, ఓనమాల నర్సయ్య, గొంగళ్ళు కోప్పర్లు పెట్టుకొని వచ్చారు... సంకలో కర్రలున్నాయి... నేను చిట్యాల లచ్చయ్యతో కలసి కామునిపెంట వద్ద కాపలా ఉంటె రాపాక నాథం  ఇంటి ఎదుటకు గుండాలు వచ్చారు ... ఎవరయ్యా మీరు...? అని చిట్యాల లచ్చయ్య ప్రశ్నించాడు...వాళ్ళు సమాధానం చెప్పకుండానే దాడికి దిగారు... మేము తిరగబడ్డాం...“కర్రలతో ఎదురుదాడి చేసాం...పహారా కాసిన పోలీసులు వచ్చారు...కనబడ్డ వాళ్ళను కొట్టడం మొదలు పెట్టడంతో గొడవ ముదిరింది... వాళ్ళకూ మాకూ దెబ్బలు తగిలాయి... దొర మనిషి వెంకనికి బలమైన గాయాలయ్యాయి... సంఘం నాయకుడు ఆరుట్ల రాంచంద్రారెడ్డికి గొంగడి ముస్కువేసి సురక్షిత ప్రాంతానికి పంపించారు... దొరకు ఈ విషయం తెలిసింది... పోలీసులను పంపాడు... తెల్లారి పోలీసులు దిగారు...నాయకులతో పాటు కాంతయ్య, రామయ్య, పాపయ్యలను, వాలంటీర్లను పట్టించాడు..తమ్మడపల్లి వీరయ్య, చుక్కా సోమయ్య, కొత్త సోమయ్యలు  పోలీసులకు చిక్కారు.... మామిండ్ల కొమురయ్య, అయిలయ్య, సలేంద్ర రామస్వామి, రాంనర్సయ్య మరికొందరు పరారయ్యారు.

పోలీసులు నాయకులను అరెస్ట్ చేసారు...ఐలమ్మ కొడుకులను పట్టుకెళ్ళారు... ఐలమ్మ కూతురు సోమనర్సమ్మ సద్దన్నంతో సెలక వద్దకు వెళ్ళింది...ముత్తిలింగయ్య పొలం దగ్గర ఉన్నాడు... సద్దన్నం పట్టుకెల్లిన సోమనమ్మను  నేమరుగొమ్ముల రాజయ్య, వీరమనేని

శేషగిరిరావు, దూదేకుల రాజమల్లు వెంబడించారు...పాలకుర్తి ఆర్గనైజర్ చకిలం యాదగిరిరావు, నాయకులు అంకిరెడ్డి సోమయ్య, మామిండ్ల అయిలయ్య కొముర‌య్య, చేలోని బావి పక్కనున్న దొడ్లో ఉన్నారు... సోమనర్సమ్మ దొడ్లోకి వెళ్ళగానే గుండాలు చుట్టుముట్టారు. నాయకులను పట్టుకునే లోపలే యాదగిరి రావు, అంకిరెడ్డి సోమయ్య తప్పించు కున్నారు. మామిండ్ల కొమురయ్య దగ్గరున్న తుపాకిని శేషగిరిరావు లాక్కున్నాడు...దొరికినోల్లను అరెస్ట్ చేసి నల్లగొండ జైలుకు పంపారు... కమ్మగాని చుక్క సోమయ్య, చిట్యాల నర్సయ్య, సోమయ్య, లచ్చయ్య లను పోలీసులు పట్టుకెల్తుండగా ఐలమ్మ అడ్డుకుంది..” మెదక్ సెషన్ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటరుగా విసూ్నర్ దేశ్‌ముఖ్ సన్నిహితుడు బాకర్ హుస్సేన్ పని చేశారు. డిఫెన్స్ లాయరుగా కొండ లక్ష్మన్ బాపూజీ పని చేశారు. దేశ్ ముఖ్ సమీప బంధువు జడ్జి పింగళి వెంకటరాంరెడ్డి నిష్పక్షపాతంగా చట్టానికి అనుకూలంగా కోర్టులో 90 పేజీల జడ్జిమెంట్ చదివి విన్పించారు. నిందితులను నిర్ధోషులుగా తీర్పు చెప్పుతూ వారిని విడుదల చేశారు. 1946 ఫిబ్రవరి 12న కేసు కొట్టివేయబడింది. కొండ లక్ష్మన్ బాపూజీ ఈ కేసులో ఎటువంటి ప్రతిఫలం ఆశించలేదు. పాలకుర్తి మొట్టమొదటి కుట్రకేసుగా చరిత్రలో నమోదు అయింది.

**కుట్ర కేసులోని నాయకులు వీరే...**

1. ఆరుట్ల రాంచంద్రరెడ్డి
2. డి. సుబ్బరావు
3. గంగుల సాయిరెడ్డి
4. మనోహరరావు
5. ఎరమరెడ్డి కోదండ రామిరెడ్డి (కడవెండి)
6. చిట్యాల నర్సయ్య (ఐలమ్మ భర్త)
7. జీడి బాలయ్య (పాలకుర్తి)
8. చిట్యాల సోమయ్య (ఐలమ్మ పెద్ద కుమారుడు)
9. కదుదుల నర్సిరెడ్డి (పాలకుర్తి)
10. చిట్యాల లచ్చయ్య (ఐలమ్మ కుమారుడు)
11. వావిలాల రామభద్రయ్య (వావిలాల)
12. నెమలిపురి చంద్రయ్య (వావిలాల)
13. వీరమనేని రామచంద్రారావు (పాలకుర్తి)లపై కేసులు నమోదయ్యాయి.

ఆరుట్ల రామచంద్రారెడ్డి పోలీసులకు దొరకలేదు. అరెస్టు కాబడిన వారిని హైదరాబాద్ సెంట్రల్ జైలుకు పంపారు. ఏడాది కాలం పాటు జైలు జీవితం గడిపారు.

# ఐలమ్మ భూపోరాటం

ఐలమ్మ వీరనారి మాత్రమే కాదు, తెలివైనది కూడా. ఆంధ్ర మహాసభ చైతన్య స్ఫూర్తి నందుకొని తనపై దేశ్‌ముఖ్ నిఘా ఉన్నప్పటికీ ఒంటరిగా కాలినడకన వెళ్ళి సంఘ అగ్రనాయకులతో చర్చించి వచ్చిన సాహసి. 1945 ఫిబ్రవరిలో ఐలమ్మ ఇద్దరు కుమారులు చిట్యాల సోమయ్య, లచ్చయ్య, ఆమె భర్త నర్సయ్యలను కుట్రకేసులో ఇరికించబడి జైలులో మగ్గుతున్నారు. 1945 నవంబర్ నాటికి ఐలమ్మ తనకు లొంగిరాలేదని మల్లంపల్లి మక్తేదారుకు చెందిన భూమిని తనకున్న అధికారంతో తనదిగా సృష్టించుకున్నాడు దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి.

మల్లంపల్లి మక్తెదారు భూమి సర్వేనెంబర్లు 130,131, 4.20 ఎకరాలు ఐలమ్మ కౌలుకు తీసుకొని పంటసాగు చేసింది. ఐలమ్మను దెబ్బతీయాలన్నా, సంఘాన్ని విచ్చిన్నం చేసి, నామరూపాల్లెకుండా చేయాలన్నా, ఐలమ్మ పండించిన పంటను స్వాధీనం చేసుకోవాలన్నది దేశ్‌ముఖ్ ఎత్తుగడ. తన వ్యూహంలో భాగంగా ఆ భూమి తనదంటూ డబ్బులు చెల్లించాలంటూ అనుచరులతో వర్తమానం పంపించాడు. ఇది చాలదన్నట్లు ఐలమ్మ వ్యవసాయ పొలంలోపనిచేస్తున్న కూలీలను బెదిరించి వెళ్ళగొట్టారు. ఐలమ్మ బెదరలేదు, అధికారులను, పోలీసు యంత్రాంగాన్ని కలసి తన గోడును చెప్పుకొంది. 60 ఊళ్ళ ఆసామి, నిజాం నమ్మిన బంటు రాంచంద్రారెడ్డి కావటం ఏఒక్క అధికారి ఐలమ్మ పక్షాన నిలబడలేదు. కొండను ఢీకొడితే తమ పదవులకే ఎసరొస్తదనే భయం అధికారులకు తట్టింది. జోక్యం చేసుకుంటే ప్రాణాలు పోతాయని గ్రహించారు. దేశ్‌ముఖ్ తో రాజీపడమని ఐలమ్మకు హితవు చెప్పారు. ఐలమ్మ జరిగిన పరిణామాల్ని "సంఘం"కు చెప్పుకొంది.

సంఘం ద్వారానే దేశ్‌ముఖ్ మెడలు వంచాలని పట్టుదలతో ఉంది. ఆంధ్ర మహాసభ నాయకుడు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి దేవులపల్లి వెంకటేశ్వర్ రావు పాలకుర్తికి

వచ్చారు. రెండు వారాలు పాలకుర్తిలో పరిస్థితుల్ని అధ్యయనం చేసారు. పండిన ధాన్యాన్ని దేశ్‌ముఖ్ అపహరించకుండా చర్యలు చేపట్టాలని నల్లగొండ జిల్లా నాయకత్వం భావించింది. సవాలుగా తీసుకొని ఐలమ్మ పొలాన్ని, పండించిన దాన్యా న్ని రక్షించేందుకు ప్రజల్లో విశ్వాసాన్ని కల్పించారు. కార్యకర్తలలో ధైర్య సాహసాలను నూరిపోశారు. జిల్లా పార్టీ ఆదేశం మేరకు భీంరెడ్డి నర్సింహారెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి, చకిలం యాదగిరిరావు, ధర్మ బిక్షమ్, నీలం విశ్వనాథం, ఆవుల పిచ్చయ్య, పసునూరి వెంకట్‌రెడ్డి, రాఘవేందర్ రావు మరో 12 మంది పాలకుర్తికి చేరుకున్నారు. వరి పంటను రక్షించేందుకు సన్నద్ధం అయ్యారు. ఓ రోజు రాత్రి 9 గంటలకు పండిన దాన్యాన్ని దోచుకు రమ్మని 400 మంది జీతగాళ్ళు మరియు అనుచరులను పంపాడు దేశ్‌ముఖ్. సూర్యాపేట నుండి వచ్చిన భీంరెడ్డి నర్సింహారెడ్డి, నల్లు ప్రతాప్‌రెడ్డి, కాసం కృష్ణమూర్తి, పాలకుర్తి యువకిశోరాలు 28 మంది సంఘ నాయకులు వాలంటీర్లు పుట్రపంపు (పొలం) వద్దకు వెళ్ళారు. కొంత భాగాన్ని దొర మనుషులు కోశారు. దేశ్‌ముఖ్ గుండాలను ఒక్కసారిగా అడ్డుకున్నారు. దేశ్‌ముఖ్ కు వ్యతిరేకంగా నినాదాలిస్తూ కొడవళ్ళు, కారం పొడులు, జెండాలు చేతబూని ఐక్యంగా నిలబడ్డారు. గుండాలను పొలంలో అడుగు పెట్టనీయకుండా ఆంధ్రమహాసభకు జై రావి నారాయణరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి..కమ్యూనిస్ట్ పార్టీకి జై.., దేశ్‌ముఖ్ దౌర్జన్యాలు నశించాలి అంటూ ఐలమ్మతోసహా అందరు ఎదురొడ్డి పోరాడారు. దీంతో బిత్తరపోయిన గుండాలు పారిపోయారు. “ఈ భూమి నాది..పండించిన పంటనాది.. తీసుకెళ్ళడానికి దొరోడెవ్వడు..నాప్రాణం పోయాకే ఈపంట, భూమి దక్కించుకోగలరు” అంటూ మాటలను తూటాలుగా మలచుకొని అక్షరం రాకపోయినా శత్రువుల గుండెల్లో అగ్ని జ్యోతి

## భూమిని మా అమ్మ కౌలుకు ఇచ్చింది

ఐలమ్మకు మా అమ్మ జయప్రదాదేవి భూమిని కౌలుకు ఇచ్చింది. కౌలుకు ఇవ్వటంలో నా ప్రమేయము లేదు. నేను ఆ భూమికి పట్టేదారుని మాత్రమే. అప్పటికి నేను మైనరునే. తనకున్న అధికారంతో దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డి భూవివాదాన్ని సృష్టించారు. మా నాన్న నరసింహారావు కమ్యూనిష్టులకు సాయంచేసేవారు. నేను ప్రజలకు మేలు చేయాలని మల్లంపల్లి సర్పంచ్ గా పని చేసాను. స్వాతంత్ర్యం అనంతరం మా భూములు వందలాది ఎకరాలు ప్రజలకు చెందాయి. మేము స్వచ్ఛందంగా వదులుకున్నాం. దేశ్‌ముఖ్ తో ఆర్థికంగా నష్టపోయాం. మా భూముల పన్నులు వారే వసూలు చేసుకున్నారు. అవి మేమే కట్టాల్సి వచ్చింది. చివరకు అప్పుల పాలై ఇల్లు అమ్ముకున్నాం. ఊరుకు దూరంగా బతికాం. మల్లంపల్లికి మొదటి సర్పంచ్ గా పనిచేసా.

**- ఉత్తంరాజు కొండల్ రావు**

**మల్లంపల్లి మక్తేదారు**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Viplavamoorti+Ailamma**

* * *